
# ఇంకోసారి విచారించండి

— రచన: రంగనాధశర్మ



ఎడిటర్ గార్కి,

తమరు నా కథ ప్రచురించలేమని విచారిస్తూ వ్రాసిన ఉత్తరం లేటుగానైనా యీ రోజే అందినది. చాల సంతోషం— ఒకరి విచారము మరొకరికి సంతోషదాయకమే గదా! ఇంతవరకూ నేను మీకు నలభయిరెండు కథలు పంపియున్నాను (తిరిగి పంపుటకు స్టాంపులు పెట్టకుండానే) మీ వద్దనుంచి నలభయిఒక్క కథలకు కార్డులు వచ్చినవి. మిగతాదానికిగూడా మీరు పంపియే ఉందురు... కాని నాకు అందలేదు.

నాకు తెల్సినంతవరకూ మీరు నలభై ఒక్కసారి నా కథలను గురించి విచారించి ఉంటారు.

అన్నిసార్లూ నేను సంతోషించాను—

నలభై రెండోసారి మీరు విచారించే ఉంటారు—

పోస్టల్ వాళ్లధర్మమా అని నాకా అవకాశం (సంతోషించే) యీ రోజు వరకు కలుగలేదు—

కనుక దాని తాలూకు ఓ 'సర్టిఫైడ్ కాపీ' ఒకటి పంపమని కోరుచున్నాను.

అది పంపే నిమిత్తం...స్టాంపులతికించి నా స్వంత అడ్రసు వ్రాసిన కవరును యిందుతో పంపుచున్నాను—

మీరు తప్పక పంపగలరు—

మీరు పంపితే...నలభై తొమ్మిది కథలకు మీరు విచారించినంతగా... నేను సంతోషిస్తాను—

దీనితోపాటు నా నలభై మూడవకథ 'తిరిగొచ్చే కథ'ను కూడా పంపుచున్నాను— ఇది త్రిప్పిపంపారో యీ జన్మలో మరి మీకు కథలు పంపవని వ్రాయడానికి గర్విస్తున్నాను—

ఎందుకంటారేమో ;

సాధారణంగా మీ పత్రిక ఏలాటి కథలు ప్రచురిస్తూందో గత పదిహేడు నెలల పత్రికలు కుణ్ణంగా చదివాను—

అందులో...

హిస్టరీ కథలు ... హిస్టీరియా కథలు..

మిస్టరీ కథలు ... మినిష్టరీ కథలు...

బాల కథలు ... బాబ్బాల కథలు...

బారు కథలు ... దర్బారు కథలు...

వాటితో పాటు 'డాట్రు' కథలు .. ప్లీడరీకథలే గాక...అమ్మాయిల్నబ్బాయిలూ.. అబ్బాయిల్నమ్మాయిలూ గిచ్చుకోవటం, హృదయాలు పుచ్చుకోవటంలాటి కథలు గూడా ప్రచురింపబడ్డాయి.

యీ కథలన్నీ చదివేక మీ 'టేస్ట్'ను కొంత గ్రహించి...నా నలభైమూడో కథలో,

మీ పదిహేడు మాసాల పత్రికల్లోని సారాంశాన్ని

గుప్పించి

చొప్పించి

మిమ్మల్నొప్పించాలని చేయాల్సిన ప్రయత్నమంతా చేశాను—

క్లబ్ డాన్సులు

ప్లీడరు పిత్తలాటకాలు...

టి. బి. పేషంట్లూ...

ముష్టివాళ్లూ...

ముదనష్టపువాళ్లూ...

భాంధవులూ ... చచ్చుపీనుగులూ

పనికిరానివాళ్లూ ... దేశనాయకులూ...

రోగగ్రస్తులు ... రొమేన్స్‌గ్రస్తులూ...

హిప్పీగుంటలు ... గుంటళ్లూ...

వగైరా.. గైరా...అన్నిట్నీ...అందర్నీ... కథలోయిరికించి.. రసపోషణ..పాత్రపోషణ.. సమపాళ్లలో... కుదిరి చమేలా పరికించి...





# ఇంకోసారి ...

మీరూ కథేసుకోపోతారా ? ఓయ్ ! అని పళ్ళికిలించి పదేపదే (వ్రాసిందంతా తిలకించి మరీ కవరంటించాను (అగ్గిపుల్లతోకాదు.. తుమ్మ బంకతో! (స్ట్రాంగుగా ఉంటుందని)

కేవలం మీ 'టేస్ట్'నే గాకుండా... అన్ని రకాల పాఠకుల రుచుల్ని ... అభిరుచుల్ని... జీర్ణించుకుని...తాత చదివినా ... తనయుడు చదివినా...అమ్మాయి చదివినా...అవ్వచదివినా ఆనందించేలా రకరకాల పాత్రల్ని సృష్టించాను—

నవ్వే వాళ్ళని ఏడిపించటం మానవ నైజం కనుక అందమైన అమ్మాయిలచేత సీరియస్ డైలాగులు చెప్పించి ... కన్నీటిని ధారాప్రవాహంగా కురిసేలా హృదయాలకు హత్తుకుపోయేలాంటి సంఘటల్ని సృష్టించి ఆ రకం పాఠకుల అభిమానాన్నిగూడా చూరగొనాలని శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేశాను—

ఇక యేడ్చేవాళ్ళనుకూడా యెంతో కొంత నవ్వించటమో .... ఓదార్చటమో... మానవత్వం అనిపించుకుంటుంది కనుక... వీట్ని కుండపోతగా కురిపించాను—

అఫ్‌కోర్స్!

కొందరేడ్చేవాళ్ళున్నారూ అంటే ఎన్ని విశ్లేషించినా వాళ్ళకు నవ్వెలా వస్తుంది నా పిచ్చిగాని ?

ఆకలి...

కాళ్ళతో నిస్సత్తువ... బతుకుభయం... రోగపీడితులు...

పూట గడవనివాళ్ళు...

కొడిగట్టిన ప్రాణంతో...

కొన ఊపిరితో...

చావలేక బ్రతికేవాళ్ళు...

చావురాక ఛస్తున్నవాళ్ళు...

ఇలాంటి వాళ్ళను నా వీట్లు యేం చేయగలవ్? పోతే...కనుపునింకీ యేడ్చేవాళ్ళు...

ఎదుటివాడు తనకన్న బాగుపడి పోతున్నాడు—

ఎదుటివాడు తనకంటె ఎత్తుకు వెళ్ళిపోతున్నాడు...'

ఎదుటివాడి పరువో... మర్యాదో...దిబ్బో.. దిరిగురడమో ... తనకంటే పెరిగిపోతున్నాడు...

నా వీట్లకు సంబరపడతాడు — ఎదుటివాడి కన్నీయించుకుంటూ.

అందుకే...

## మీకు సంతానం లేదా?



... కల్గలేదే, నిరాశచెందిన సోదరీమణులు, మా సలహా సంప్రదింపులచే, దేశములో పల్లు ప్రాంతముల స్త్రీలు, సంతానవతులై పంపిన ప్రశంసా పత్రములు అనేకము గలవు. ఉచిత సలహా. వివరములకు:

**శ్రీనాగార్జున మూలికా కుటీరం**

రైల్వే స్టేషన్‌వద్ద — రామాలయం వీధి,
**తెనాలి - 2.**



## సంపూర్ణ ఆరోగ్యం పొందండి



శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు సెక్సు స్పెషలిస్టు (గుప్త రోగ నిపుణులు) ను సంప్రదించండి. (22 సంవత్సరాల అనుభవం) డా. రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డ్) నీరసము, నరముల బలహీనత, చికిత్స ద్వారా నయం చేసుకుని వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందుల ద్వారానేకాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయంచేయబడును.

సంప్రదించు వేళలు ఉ. 8.00 నుండి 1.00వరకు సా.4.00నుండి రా.9.30వరకు ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపితము.

**రాయ్ మెడికల్ హాల్**

బ్రాంచి ఆఫీసు: మొదటి అంతస్తు, గాంధీనగరం, అలంకార్ టాకీస్ ఎదుట, **విజయవాడ-3** · ఫోన్ 74658.

హెడ్ ఆఫీసు: మొదటి అంతస్తు, సెయింట్ మేరీస్‌రోడ్, మనోహర టాకీస్‌వద్ద **సికింద్రాబాద్** (ఫోన్ 72184)


# ఇంకోసారి ...

అబాపతు వాళ్లనూ కొల్లలు కొల్లలుగా పాత్రలద్వారా పాత్రలు పలికే మాటలద్వారా.. నా నంబర్ మూడో కథలో పరిచయం చేశాను.

పనసకాయ దొరికినప్పుడే తద్దినం పెట్టేస్తే మంచిదని దేశనాయకుల్నికూడా నా కథలో (నంబర్ మూడవ) యెక్కువగా ఉంచుదామనుకున్నాను.

స్థలాభావంచేత న్యూడ్‌లకాయాల్ని పరిమితం చేయాల్సి వచ్చింది.

అయినా అన్నమంత పట్టిచూడాలేంటి ... దేశనాయకులంతా 'స్టాండర్డ్' సైజులోకి మారిపోతారనేది నిర్వివాదాంశం నేనీ నిర్ణయానికి రావటం గత పదిహేడు నెలల మీ పత్రికల్లో పడిన కార్టూన్లు చూసిన తర్వాతేనని గ్రహించగలరు.

పొరపాటున ఏ సినిమావాళ్ళయినా నా కథగాని కొనుక్కుపోతారేమోనని వాళ్ళకు కావల్సిన హంగులు చిన్నో జొప్పించాను.

నేను సృష్టించిన క్లబ్ డాన్సర్ ముందు...యింతవరకూ సినిమాలోకంలోని ఏ సెక్సుబాంబయినా బలాదూర్ ... ప్రేక్షకులు కోరేది యివ్వటం సినిమావాళ్ల సాంప్రదాయం కనుక — పాఠకులు కోరేది వ్రాయటం రచయిత బాధ్యత — సినిమా వాళ్ళకూ... రచయితకూ ... తేడా యేమిటంటే...వాళ్ళు గుడ్డలు విప్పేసి నాట్యం చేస్తున్నట్టు తెరమీద చూపిస్తారు—

రచయిత కాగితంమీద వ్రాస్తాడు— అంతే!

యిన్నిరకాల మనస్తత్వాల్ని ... మనుగడల్ని... ఎత్తుగడల్ని ... ఇంత తక్కువ పేజీల కథలో ... యిరికించి పాత్రౌచిత్యానికి భంగం రాకుండా ... కథాగమనంలోని అందం చెడకుండా ... ఉత్కంఠ కలిగించేలా వ్రాయటం అనేది అసామాన్యమైన పనిన్నీ ... అరుదైనదనిన్నీ, తమకు తెలియని విషయం కాదు.

కథలోని పాత్రలు ... సంభాషణలూ... చివరకు చివర్లో గూడా నా స్వకపోల కల్పితమేననీ... దేనికీ అనువాదం... అనుసరణ కాదని మీరు కోరినట్లుగా నా నంబర్ మూడవ కథ వ్రాతప్రతి మీదే వ్రాసాను.

నా కథలోని విషయాలు భారతదేశంలో ఏ ఒక్కరి జీవితాన్నయినా సరిదిద్దగల్గితే... తద్వారా లభించే అంతర్జాతీయ కీర్తి అంతా నా కథ ప్రచురించిన మీకే చెందుతాయని వేరేగా నేను వ్రాయనక్కర్లేదు—

కథలో బిగువు...కథనంలో వైశిష్ట్యత... పాత్ర చిత్రణలో ఔన్నత్యం ... కల్పనలో కమ్మదనం... మిమ్మల్ని ... మీద్వారా పాఠకుల్ని ఆకట్టుకుంటాయనే భావిస్తాను.

చేబ్రోలు } ఇట్లు భవదీయుడు
13-7-72 } ఆమంచిసత్యశివ

శంకర సూర్యవెంకటలక్ష్మీనరసింహ సుందర ప్రకాశరాజేశ్వర రంగసోమయాజులు వ్రాలు.

**ఇందుతో జతపరచబడినవి:**

1. తిరిగొచ్చే కథ 12 పేజీలు (కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయబడినది.)
2. స్టాంపులు అతికించిన స్వంత చిరునామాగల కవరు.

(నంబర్ రెండోసారి మీరు తిరగ్గొట్టినప్పుడు అదేసారి నేను సంతోషించేది చాలాకూ 'సర్టిఫైడ్ కాపీ' పంపే నిమిత్తం)

పి. యస్.

ఈ కథ నాల్రోజుల క్రిందటే మీకు పంపాల్సింది — కాని మా ఊరి పోస్టాఫీసులో ఎప్పటిలాగే స్టాంపులు దొరక్కపోవటంవల్ల వాయిదా వేయాల్సొచ్చింది. అయితే... ఈ వ్యవధిలో మీ నంబర్ రెండవ విచారం సంతోషంగా అనేక రాష్ట్రాలు తిరిగి నా వద్దకు చేరింది. కనుక మీరు 'సర్టిఫైడ్ కాపీ' పంపనక్కర్లేదు. అయినా పైన హామీ యిచ్చాను గనుక తమరు నంబర్ తొమ్మిది కథలకు విచారించినంత... నేను సంతోషించగలనని మనవి చేస్తున్నాను— ఎలాగూ స్టాంపులంటించిన కవరు జతచేశాను కనుక మీరేం పంపదల్చుకున్నా ఆ కవర్లోనే పంపండి.

చేబ్రోలు } సం॥ పై విధంగానే.
17-3-72 }